## క్లుప్తంగా

### ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న ఉపాధ్యాయులు

త్రిపురారం : మండల కేంద్రానికి చెందిన షేక్ లతీఫ్ ఎంఈఓ కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేటర్‌గా విధులు నిర్వహిస్తూ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడు లతీఫ్ కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉండడంతో వివిధ గ్రామాల ప్రభుత్వ ఉపాధ్యాయులు రూ.1లక్ష 18వేలు జమచేసి ఎంఈఓ బాలాజీనాయక్ ఆధ్వర్యంలో మంగళవారం అతడి కుటుంబ సభ్యులకు అందజేశారు.

### కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వాలు

దేవరకొండ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని, సీపీఐ ఆధ్వర్యంలో ప్రభుత్వాలపై బలమైన ఉద్యమాలు నిర్వహించాలని పార్టీ మండల కార్యదర్శి పార్లపల్లి కేశవరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలో నిర్వహించిన పట్టణ కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో వెంకట్రాములు, ఆంజనేయులు, బుచ్చయ్య ఉన్నారు.

### స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులకు సన్మానం

దేవరకొండ : దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్‌కు బహుజన సాహిత్య అకాడమి ఇటీవల ఉత్తమ సేవా జాతీయ అవార్డును అందజేసింది. అసోసియేషన్‌కు అవార్డు రావడం పట్ల మంగళవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో కార్యాలయ సిబ్బంది అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్వీటీని శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డీఏఓ అరుణ, డీటీ అయ్యూబ్, సిరాజ్, సునీత, శ్రీధర్, మహేష్ పాల్గొన్నారు.

### కుటుంబానికి పరామర్శ

త్రిపురారం : మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు గాదెపాక నాగయ్య అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. దీంతో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, గిరిజన సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్, నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి వెంట త్రిపురారం పీఏసీఎస్ చైర్మన్ ధనావత్ జయరాంనాయక్, బీఆర్ఎస్ నాయకులు కామర్ల జానయ్య, రామచంద్రయ్య, పావనగుండ్ల వెంకటాచారి పాల్గొన్నారు.

### 'ప్రజల వద్దకు ఆర్టీసీ'



మాట్లాడుతున్న డిపో మేనేజర్ పాల్

మిర్యాలగూడ : వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామంలో మంగళవారం ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు హైదరాబాద్‌కు వెళ్లాలంటే గ్రామ అడ్డరోడ్డు వద్ద వేచి చూడగా కొన్ని బస్సులు ఆపుతున్నారని, కొన్ని ఆగకపోవడంతో తాము మిర్యాలగూడకు వెళ్లి దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందన్నారు. దీంతో స్పందించిన ఆర్టీసీ డీఎం పాల్ మాట్లాడుతూ.. శెట్టిపాలెం గ్రామ అడ్డరోడ్డు వద్ద బస్సులు ఆపేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

### మార్కెట్ చైర్మన్‌కు సన్మానం

త్రిపురారం : మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు మర్ల చంద్రారెడ్డి నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా ఇటీవల నియమితులయ్యారు. దీంతో మంగళవారం రాష్ట్ర గిరిజన సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బహునూతుల నరేందర్, ధనావత్ జయరాంనాయక్, పావనగుండ్ల వెంకటాచారి, నగిరి శ్రీనివాస్ పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రీబాయి పూలే సేవలు మరువలేనివి

హాలియా : భారతదేశ ప్రముఖ సంఘ సంస్కర్తలలో సావిత్రీబాయి పూలే ఒకరని ఆమె మహిళా అభ్యున్నతికి చేసిన సేవలు మరువలేనివని జెడ్పీ వైస్‌చైర్మన్ ఇరిగి పెద్దులు, మున్సిపల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సాదం సంపత్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి యనమల సత్యం, పట్టణ కార్యదర్శి దోరేపల్లి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ ప్రసాద్ నాయక్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, రాంబాబు, మట్టారెడ్డి, సైదులు, జానకిరాములు, మొగలయ్య, యల్లయ్య, నరేందర్, సైదాచారి ఉన్నారు.

**బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..**

బీసీ సంక్షేమ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు జవ్వాజి వెంకటేశ్వర్లు సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పోషం శ్రీనివాస్‌గౌడ్, సురభి రాంబాబు, బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ నాయకులు కురాకుల వెంకటేశ్వర్లు, యనమల సత్యం, గడ్డం రమణయ్య, రమణయ్య ఉన్నారు.

**చల్మారెడ్డిగూడెం ఉన్నత పాఠశాలలో..**

అనుముల మండలంలోని చల్మారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్ఎం ఆకురాతి అమృతయ్య, పాఠశాల ఉపాధ్యాయులు మందా సైదులురావు గౌతమ్, నిర్మల, రామకృష్ణ, వడ్త్యా సునిత, శ్యామలాదేవి పాల్గొన్నారు.

మిర్యాలగూడ : సావిత్రీబాయి పూలే జయంతిని మంగళవారం వేములపల్లిలోని ఆదర్శ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఖమ్మంపాటి శంకర్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కొర్ర సైదానాయక్, పుట్ట సంపత్, రెమడాల ఝాన్సీ, అజయ్, మణి పాల్గొన్నారు.

**రావులపెంట జెడ్పీహెచ్ఎస్‌లో..**

వేములపల్లి మండలం రావులపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రీబాయి పూలే జయంతిని ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మంగళ మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాలి జగన్మోహన్, వినోద్‌కుమార్, మైనం కృష్ణయ్య, శ్రీధర్‌కుమార్, గుడిపాటి కోటయ్య, చైతన్యలత పాల్గొన్నారు.



హాలియాలో నివాళులర్పిస్తున్న జెడ్పీ వైస్‌చైర్మన్ ఇరిగి పెద్దులు తదితరులు

మిర్యాలగూడఅర్బన్ : సావిత్రీబాయి పూలే 192వ జయంతి వేడుకలను మంగళవారం పట్టణంలోని కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ భిక్షమయ్యగౌడ్ సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు నర్సింగ్ కోటయ్య, నరేందర్, రామ్‌రెడ్డి, సునంద తదితరులున్నారు.

**ట్రాన్స్‌కో కార్యాలయంలో..**

విద్యుత్ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక ట్రాన్స్‌కో కార్యాలయంలో సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఆ సంఘం రాష్ట్ర సహాయ, జిల్లా అధ్యక్షుడు మారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో 1104 యూనియన్ అధ్యక్షుడు సోమయచారి, 327యూనియన్ అధ్యక్షుడు ఆంజనేయులు, తోట వెంకటేశ్వర్లు, ఏఈలు రవీందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, షఫి తదితరులున్నారు.

**కేవీపీఎస్ ఆధ్వర్యంలో..**

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలో కులవివక్ష పోరాట సమితి, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు రెమడాల పరశురాములు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్, మల్లయ్య, సైదానాయక్, సంపత్, అజయ్, మణి తదితరులున్నారు.

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంపులో గల షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం కార్యాలయంలో మంగళవారం ఆ సంఘం ఆధ్వర్యంలో సావిత్రీబాయ్ పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం డివిజన్ అధ్యక్షుడు మాడుగుల శ్రీనివాస్, సామాజిక వేత్త డాక్టర్ జాడీ రాజు, మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం నాయకులు శ్రీనివాస్, సాజిద్‌ఖాన్, సోమయ్య, నాగభూషణం, జయరాజు, మట్టయ్య తదితరులున్నారు.

**బీసీ బాలికల వసతిగృహంలో..**

పట్టణంలోని బీసీ బాలికల వసతిగృహంలో మంగళవారం బీసీ మహిళా సంఘం ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్ వార్డెన్ కవితను సత్కరించారు. కార్యక్రమంలో సంఘం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సందేనబోయిన జయమ్మ, జిల్లా కార్యదర్శి బంటు కవిత, పట్టణ అధ్యక్షురాలు మండలి సావిత్రి, పట్టణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుండెబోయిన నాగేశ్వర్‌రావు, మహేష్‌గౌడ్, మురళీయాదవ్, శ్రీనివాస్ ఉన్నారు.

**తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..**

పట్టణంలోని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో ఆ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు పోగుల సైదులు, సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకన్నగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కర్నాటి శివరామకృష్ణ, నియోజకవర్గ ఉపాధ్యాయులు సతీష్‌కుమార్ ఉన్నారు.

**బీసీ గురుకులంలో..**

నాగార్జునసాగర్ : మున్సిపల్ కేంద్రంలోని మహాత్మాజ్యోతిబా పూలే తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల గురుకులంలో సావిత్రీబాయి పూలే జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

త్రిపురారం : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ అనుముల పాండమ్మ శ్రీనివాస్‌రెడ్డి, బీసీ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సర్నాల వెంకన్న, హెచ్ఎం వెంకటేశ్వర్లు, లావురి వెంకన్న, గోపి, సైదిరెడ్డి, రామనర్సయ్య, విష్ణుకుమార్, మల్లయ్య పాల్గొన్నారు.

దేవరకొండ : సావిత్రీబాయి పూలే జయంతిని మంగళవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆయా సంఘాలు, పార్టీల నాయకులు కంబాలపల్లి వెంకటయ్య, ఏకుల రాజారావు, బుర్రి వెంకన్న, ఎర్ర ఆంజనేయులు, సైదులు, రమావత్ రమేశ్‌నాయక్ పాల్గొన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో ఏకె.ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ కట్టబోయిన అనీల్‌కుమార్ సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయురాళ్లను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శ్వేత, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహిత కట్టబోయిన సైదయ్య, శివప్రసాద్, ఎరనాగుల సైదులు, పాఠశాల ఉపాధ్యాయురాళ్లు షకీరాసుల్తానా, ప్రవీణి, మీనా, పుష్పలత, విమల, మల్లీశ్వరి పాల్గొన్నారు.



కొండమల్లేపల్లి : సావిత్రీబాయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

పెద్దవూర : సావిత్రీబాయి పూలే జయంతిని మంగళవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ చెన్ను అనురాధసుందర్‌రెడ్డి, ఎంపీడీఓ కె.విజయకుమారి, హెచ్ఎం కె.శ్రీనివాస్, జార్జ్, హిమవంతరెడ్డి పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీటీయూ దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు పిల్లుట్ల చంద్రశేఖర్, ఎంపీపీ రేఖశ్రీధర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, ఎంఈఓ మాత్రునాయక్, హెచ్ఎం మంద సత్యనారాయణ, రమేశ్, దామోదర్ పాల్గొన్నారు.

**బీఎస్పీ ఆధ్వర్యంలో..**

బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ రమావత్ రమేశ్ నాయక్, నియోజకవర్గ అధ్యక్షుడు ఎర్ర కృష్ణజాంబవ్, కూర శ్రీకాంత్, యాదగిరి, రామకృష్ణ ఉన్నారు.

**ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో..**

ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో గంజి శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, సతీష్, గోపాల్, పరమేశ్, అజేయ్ పాల్గొన్నారు.



నాగార్జునసాగర్‌లో ..



మిర్యాలగూడ అర్బన్ : కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పాల్గొన్న అధ్యాపకులు



మిర్యాలగూడలోని బీసీ బాలికల హాస్టల్‌లో వార్డెన్ కవితను సన్మానిస్తున్న నాయకురాలు



పెద్దవూరలో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, నాయకులు



దేవరకొండ : బీఎస్పీ ఆధ్వర్యంలో..

### క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది

దేవరకొండ : క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని పీసీసీ సభ్యుడు, కర్నాటిపల్లి ఎంపీటీసీ నేనావత్ కిషన్‌నాయక్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మైనంపల్లిలో స్వర్గీయ కొర్ర రమేశ్ స్మారకంగా నిర్వహించే నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మైనంపల్లి ఎంపీటీసీ కొర్ర గౌతమిరాంసింగ్, సర్పంచ్‌లు దీప్లానాయక్, శ్రీను నాయక్, ఉపసర్పంచ్‌లు వెంకటయ్య, చిన్నా నాయక్, నాయకులు సీత్యానాయక్, పాండు నాయక్, కొర్ర నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

### కార్మికుల సంక్షేమానికి యూనియన్ కృషి



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

మిర్యాలగూడ అర్బన్ : కార్మికుల సంక్షేమానికి సీఐటీయూ యూనియన్ కృషి చేస్తుందని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలో బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నూతన క్యాలెండర్‌ను ఆ సంఘం నాయకులతో కలసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు మల్లు గౌతంరెడ్డి, బీఎం.నాయుడు, వెంకటేశ్వరరావు, డైమండ్ శ్రీను, మంద రాజు, పాశం గోవర్ధన్‌రెడ్డి, నాగులుమీరా, సైదులునాయక్, సోములు, ప్రసాద్ తదితరులున్నారు.

### పాఠశాలకు భవనం మంజూరు చేయాలని వినతి

మిర్యాలగూడ : దామరచర్ల మండలంలో గురుకుల బాలుర పాఠశాలకు సొంత భవనం మంజూరు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ మంగళవారం పట్టణంలో జేసీ భాస్కర్ రావుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. పాఠశాల సొంత భవనం లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో కొర్ర సైదానాయక్, ఉపేందర్, హేమంత్ పాల్గొన్నారు.

### క్యాలెండర్ ఆవిష్కరణ

మిర్యాలగూడ : పట్టణంలోని రెడ్డి సంక్షేమ సంఘం కార్యాలయంలో ఆ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను తెలంగాణ ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రెడ్డి సంక్షేమ సంఘం ఆర్థికంగా వెనుకబడిన నిరుపేదలకు చేయూతనందించాలని, సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏటా నిరుపేద విద్యార్థులకు అందజేస్తున్న స్కాలర్‌షిప్‌లను పెంచి మరింత మందికి అందించాలని, నిరుద్యోగులకు స్కిల్ డెవలప్‌మెంట్‌పై శిక్షణలు ఇచ్చి చేయూతనందించాలని కోరారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి, కంచర్ల అనంతరెడ్డి, చెన్నారెడ్డి, నూకల వేణుగోపాల్‌రెడ్డి, దేశిడి శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి

- ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషిచేస్తున్నారని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో ఎస్డీఎఫ్ గ్రాంట్ ద్వారా గ్రామానికి రూ.20లక్షల చొప్పున మంజూరైన రూ.1.60కోట్లతో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డితో కలిసి శంకుస్థాపన చేసి మాట్లాడారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు తనవంతుగా కృషిచేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ నూకల సరళహన్మంతరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబునాయక్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు గడగోజు ఏడుకొండలు, పంచాయతీరాజ్ డీఈ వెంకటేశ్వర్ రావు, ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి, నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

**టీఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి : ఎమ్మెల్యే**

పెద్దఅడిశర్లపల్లి : తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి చెందుతున్నాయని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం మన ఊరు - మన ప్రభుత్వం-మన పథకాలు కార్యక్రమంలో భాగంగా మండలంలోని రాంపురం, మునావత్‌తండా గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ చేపట్టిన పథకాల కారణంగా తెలంగాణలో వ్యవసాయం పండుగలా మారిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వల్లపురెడ్డి, సర్పంచ్‌లు శివాజీనాయక్, అంజిరెడ్డి, బస్సీలాల్, మండల ప్రధాన కార్యదర్శి తోటకూరి పరమేష్, చందూ నాయక్, కల్లూరి శ్రీనివాస్‌రెడ్డి, కడారి శ్రీనివాస్‌యాదవ్, శేఖర్‌రెడ్డి, యాదగిరి, మల్లేష్, కృష్ణ ఉన్నారు.



మిర్యాలగూడ : సీసీరోడ్ల నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

**అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్సీ**

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని నాయకునితండాలో ఎస్డీఎఫ్ నిధుల నుంచి మంజూరైన రూ.5లక్షల సీసీరోడ్డు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ భగవాన్‌నాయక్, వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కేవీ. రామారావు, సర్పంచ్‌లు కొండానాయక్, పమ్మి జనార్దన్‌రెడ్డి, కౌన్సిలర్ రామకృష్ణ, అల్లి పెద్దిరాజు, మేరావత్ మునినాయక్, నాగేందర్, భిక్షాలు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

- ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

పెద్దఅడిశర్లపల్లి : టీఎల్ఎం (టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్) మేళాలు విద్యార్థులకు దోహదపడతాయని, గదిలో పాఠాలు బోధించడంతో పాటు సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని దుగ్యాల మోడల్‌స్కూల్‌లో ఏర్పాటు చేసిన (టీఎల్ఎం) బోధనాభ్యసన సామగ్రి కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈఓ తరి రాము, ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి, కాంప్లెక్స్ హెచ్ఎం సాగర్, శ్రీనివాస్, శ్రీనివాస్‌రావు ఉన్నారు.

దేవరకొండ : కృత్యాధార బోధనకు బోధనోపకరణాలను విరివిగా ఉపయోగించాలని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మార్సీ భవనంలో టీఎల్ఎం (టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్) మేళాను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, ఎంఈఓ మాతృనాయక్, శిరందాసు కృష్ణయ్య, వడ్త్య దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

**విద్య బలోపేతానికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి**

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : ప్రభుత్వ పాఠశాలలను, ప్రభుత్వ విద్య బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన బోధన భ్యాసన సామగ్రి (టీఎల్ఎం) మేళాను మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆంగోతు భగవాన్‌నాయక్, ఎంఈఓ తరి రాము, నోడల్ అధికారి సైదానాయక్, పీఆర్‌టీయూ, యూటీఎఫ్ మండల అధ్యక్షుడు మంకెన రామచంద్రారెడ్డి, సైదులు, కట్టబోయిన సైదులు, సత్యనారాయణ, మధు పాల్గొన్నారు.

**పాఠశాలల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం : ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్**

త్రిపురారం : ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే ధ్యేయంగా ప్రభుత్వం మన ఊరు-మన బడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టి అభివృద్ధి చేస్తుందని గిరిజన సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బోధన సామగ్రి మేళాను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ అనుముల పాండమ్మ, నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, ఎంపీపీ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బహునూతుల నరేందర్, పీఏసీఎస్ చైర్మన్ ధనావత్ జయరాం నాయక్, హెచ్ఎం వెంకటేశ్వర్లు, వెంకన్న, విష్ణుకుమార్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఉన్నారు.



దేవరకొండ : టీఎల్ఎం మేళాను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్ తదితరులు

**మేళాలతో ఉపయోగం : ఎమ్మెల్యే భగత్**

హాలియా : టీఎల్ఎం మేళాలు విద్యార్థులకు ఉపయోగపడతాయని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. మంగళవారం అనుముల మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక నిర్మల పాఠశాల్లో ఏర్పాటు చేసిన ఎఫ్ఎల్ఎన్, టీఎల్ఎం మేళాను ఆయన సందర్శించి మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ ఇరిగి పెద్దులు, ఎంపీపీ పేర్ల సుమతి పురుషోత్తం, మండల విద్యాధికారి బాలునాయక్, మండల నోడల్ అధికారి వెంకటేశం, మున్సిపల్ చైర్‌పర్సన్ పార్వతమ్మశంకరయ్య, కౌన్సిలర్ తదితరులు పాల్గొన్నారు.

**విద్యా బోధనకు బోధనోపకరణాలను ఉపయోగించాలి : ఎమ్మెల్యే భాస్కర్‌రావు**

మిర్యాలగూడ : ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధన సులువుగా అర్థం కావడానికి బోధనోపకరణాలను విరివిగా ఉపయోగించాలని ఎమ్మెల్యే భాస్కర్‌రావు అన్నారు. మంగళవారం పట్టణంలో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ మేళాను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ కార్పొరేషన్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, ఎంపీపీ నూకల సరళహన్మంతరెడ్డి, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా విద్యాధికారి వంగూరి వీరయ్య, ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి, ఎంఈఓ బాలాజీనాయక్, నోడల్ అధికారి సాంబశివరావు, హెచ్ఎంలు పాల్గొన్నారు.

డిండి : మండల కేంద్రంలో మండల స్థాయి టీఎల్ఎం (బోధన అభ్యసన సామగ్రి) మేళాను మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ మాధవరం సునీతాజనార్దన్‌రావు, సర్పంచ్‌లు సాయమ్మ, లక్ష్మి, ఎంపీటీసీ వెంకటయ్య, ఎంఈఓ సామ్యానాయక్, నోడల్ ఆఫీసర్ రాంరెడ్డి ఉన్నారు.



హాలియాలో టీఎల్ఎం మేళాను తిలకిస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం టీఎల్ఎం మేళాను నిర్వహించారు. ఈ మేళాలో బీసీటీయూ దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు పిల్లుట్ల చంద్రశేఖర్, ఎంపీపీ రేఖశ్రీధర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు.

చందంపేట : మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో మండల నోడల్ ఆఫీసర్ నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులు పలు బోధనాభ్యసనాలపై స్టాళ్లను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ బాణావత్ పద్మ, జెడ్పీటీసీ బాలునాయక్, వైస్ ఎంపీపీ ఆరెకంటి ముత్యాలమ్మ, సర్పంచ్ పల్సబాలమణి, పీఏసీఎస్ చైర్మన్ చినబాలయ్య, హెచ్ఎం మల్లేశ్వర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ (టీఎల్ఎం)ను ఉపయోగించి బోధించడంతో విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు మెరుగుపడుతాయని ఎంపీపీ చెన్ను అనురాధసుందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీఎల్ఎం మేళాను ప్రారంభించి మాట్లాడారు. మేళాలో సబ్జెక్టుల వారీగా ప్రతి సబ్జెక్టుకు ఐదు బహుమతుల చొప్పున అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ నడ్డి లింగయ్య, ఎంపీటీసీ కృష్ణారావు, హెచ్ఎంలు కె.శ్రీనివాస్, జార్జ్, హిమవంతరెడ్డి పాల్గొన్నారు.

గుర్రంపోడు : మండల కేంద్రంలోని మోడల్‌స్కూల్‌లో మండల స్థాయి టీఎల్ఎం మేళాను ఎంపీడీఓ శ్రీపాద సుధాకర్ మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ షేక్ మస్రత్ సయ్యద్‌మియా, ఎంపీటీసీ కుప్ప రాములు, మండల విద్యాధికారి తరి రాములు, మండల నోడల్ అధికారి సీహెచ్, వెంకట్రామ్‌రెడ్డి, కాంప్లెక్స్ హెచ్ఎంలు కె.రాములు, శ్రీనయాచారి పాల్గొన్నారు.



తిరుమలగిరి : టీఎల్ఎం మేళాలో బోధన సామగ్రిని పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి



త్రిపురారంలో బోధనాభ్యసన సామగ్రి స్టాల్‌ను పరిశీలిస్తున్న రాంచందర్‌నాయక్

# సమస్యల పరిష్కారమే పీఆర్‌టీయూ ధ్యేయం

మిర్యాలగూడ : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పీఆర్‌టీయూ పని చేస్తుందని ఆ సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండీ.ఇంతియాజ్, చాడ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం వేములపల్లి మండలం రావులపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎంలు ఎం.మంగళ, వై.అరుణకుమారి, వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని, జిల్లా బాధ్యులు గుడిపాటి కోటయ్య, గోనె అయ్యప్పరెడ్డి, మాలి జగన్మోహన్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : మండల కేంద్రంలో పీఆర్‌టీయూ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్లను మంగళవారం ఎంపీపీ చెన్ను అనురాధసుందర్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కూస్‌రెడ్డి విజయకుమారి, పీఆర్‌టీయూ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దండ వీరారెడ్డి, టి.లక్ష్మీప్రభ, హెచ్ఎంలు శ్రీనివాస్, జార్జి, హిమవంతరెడ్డి, రాష్ట్ర నాయకులు బాణావత్ సక్రునాయక్, మేదరి దేవేందర్, పాపిరెడ్డి, ఏ.శైలజ, రూపా పాల్గొన్నారు.



హాలియాలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

**ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి**

తిరుమలగిరి (నాగార్జునసాగర్) : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో క్యాలెండర్, డైరీని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ అంగోతు భగవాన్‌నాయక్, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు మంకెన రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆవుల మధు, సత్యనారాయణ, కేపీ.వెంకటేశ్వర్లు, శైలజ, విజయలక్ష్మి, యశోద పాల్గొన్నారు.



మిర్యాలగూడ : ఆవిష్కరణలో పాల్గొన్న నాయకులు

హాలియా : పట్టణంలో పీఆర్‌టీయూ నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం ఎమ్మెల్యే నోముల భగత్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, ఎంఈఓ బాలునాయక్, పీఆర్‌టీయూ సంఘం అనుముల మండల అధ్యక్ష, కార్యదర్శులు సునిల్, మధు సత్యవతి, దివ్యలక్ష్మి ఉన్నారు.